విశాలాంధ్ర కృష్ణా జిల్లా

18 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి: అంగన్వాడీ కేంద్ర ప్రీ స్కూల్ పిల్లలకి సైతం ఎట్ట కేలకుగురువారం నుంచి ఒంటి పూట బడులు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు గత నెల 18 నుంచి ప్రారంభమవగా అంగన్వాడి బడులు మూడు వారాల తర్వాత ప్రారంభించారు. తొలిరోజు పిల్లల హాజరు సంఖ్య తగ్గినా మండలంలోని 67 కేంద్రాలలో సుమారు 570 మందికి పైగా పిల్లలు హాజరైనట్టు సమాచారం. ఈ కేంద్రాలను సి.డి.పి.ఓ.పి. భానుమతి పర్యవేక్షణలో సెక్టార్ సూపర్‌వైజర్ ఏఎస్ కళ్యాణి (కూచిపూడి), అబ్దుల్ సలీమున్నిసా (నిడుమోలు), ఏనుగు పుణ్యవతి (మొవ్వ) పరిశీలించారు. మే నెల ఆఖరి వరకు కొనసాగేఒంటిపూట బడులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు కొనసాగుతాయి.

రూపుదిద్దుకొంటున్న 'అంగన్వాడీ కేంద్రాలు'

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ ఐసిడిఎస్.ప్రాజెక్టు పరిధి లోని అంగన్వాడీ కేంద్రాల్లో 120 కేంద్రాలు మరమ్మతులతో పాటు, రంగులతో ముస్తాబయ్యాయి. పలు కేంద్రాలకు చిన్న చిన్న మరమ్మ తులకు రంగులకు ఒక్క కేంద్రానికి 6వేలరూపాయల చొప్పునస్త్రీ శిశు సంక్షేమ శాఖ కేటాయించింది, ఈ నిధులను గత ఏడాది డిసెంబర్ నెలలో కేటాయించారు అయితే అప్పట్లో సిబ్బంది సమ్మెలో కొనసాగుతుండడంతోఏ విధమైన పనులు చేయించు కోలేకపోయారు. మొవ్వ మండలంలో 45, ఘంటసాల మండలంలో 35, మండలంలో 40 కేంద్రాలకు పనులు పూర్తి చేయించారు. ఇదే విషయాన్ని సిడిపిఓ పి భానుమతి వెల్లడించారు.. అలాగే ప్రాజెక్టు పరిధిలోని 120 కేంద్రా లకు మేజర్ రిపేర్లకు నిధులు కేటాయించారు. అయితే సాంకేతికపరమైన చర్యల అనంతరం పనులు మొదలుపెట్టే అవకాశాలు ఉన్నాయి.

మా 'మంచి' మాస్టారు... నాగరాజు...

-ఎంఈఓకి వివరించిన గ్రామస్తులు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం అవురుపూడి దళితవాడలోనిఏ.ఏ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్ము నాగరాజు పై అసత్య ఫిర్యాదులు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పలువురు కోరారు.. ఆ ప్రధా నోపాధ్యాయులపైచేసిన వాట్సాప్ ఫిర్యాదును అనుసరించి గురువారం మొవ్వ మండల విద్యాశాఖ అధికారిణి -2 కే శ్రీ లక్ష్మి పాఠశాల ప్రాంగణంలోగ్రామస్తులతో,తల్లిదండ్రులతో విచారణ నిర్వహించారు. దీనిపై గ్రామస్తులు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా పాఠశాలలో ప్రధా నోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆయన పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దారని వివరించారు. గత ఏడాది ఏపీఆర్జేసీపరీక్షలలో తొలి విడత లోనే ఉత్తీర్ణురా లైనచేబ్రోలుధనశ్రీసీటు సంపాదించుకుందని,అలాగే ఏడాది నిర్వహించిన ప్రవేశ పరీక్షలలో తాడేపల్లి నితిన్ ఉత్తీర్ణుడై పామర్రు మండలం నల్లకుంట లోనే గురుకులపాఠశాలలోసీటు సంపాదించుకొన్నట్లు వెల్లడించారు. ఇంతటి ఉన్నత విద్యా ప్రమాణాలు తో పాఠశాలను నిర్వహిస్తున్న ఆయనపై అసత్య ఆరోపణలు చేయటం పట్ల వారు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో బుధవారం కోడిగుడ్లతో గల విద్యార్థి దాసి హర్ష కుమార్ను కూడా విచారణ నిర్వహించారు. అలాగే ఎంపీ ఎలిమెంటరీ రెగ్యులర్ పాఠశాలలో సైతం విచా రణ నిర్వహించారు . అనంతరంగ్రామస్తులు ఇచ్చిన లిఖితపూర్వక వినతి పత్రా న్ని తీసుకున్నారు.ఈ విచారణలో దాసి వెంకటేశ్వరరావు,మేడంకి నాగేశ్వ రరావు, సిహెచ్ అంజమ్మ, డి.నాగజ్యోతి, తెనాలి నాంచారమ్మ, జి కుమారస్వామి, దాసినిర్మల, గుజ్జుల వెంకటలక్ష్మి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఈ ఉపాధ్యాయులు మద్దతుగాసర్పంచ్ఏనుగు ఝాన్సీ లక్ష్మి మాజీ సర్పంచ్ ఏనుగు మోహనరావు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు కలగా రామకృష్ణ (చల్లపల్లి) ఫోన్లో సమాచారం అందించారు. ఆమెకు అందజేసిన వినతిపత్రాన్ని పత్రికల కూడా అందజేశారు.

వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-ఎ కొండూరు: ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండ లం చీమలపాడు గ్రామ సచివాలయ వాలంటీర్లు 24 మంది గాను 16 మంది మూకుమ్మడి గ బుధవారం రాజీనామా చేసి పత్రాలను గ్రేడ్ ఫైవ్ సెక్రెటరీ బి. గోపీకృష్ణకు అంద చేశారు.ఈ సందర్భంగా సచివాలయ వాలంటీర్లు కుటిల రాజకీయాలతో మా సేవలు పై కోర్టుకు వెళ్లారని కోర్టు ఇచ్చిన నియమ నిబంధనలు ఎన్నికల కమిషన్ అమలు పరచడంతో తమ అవసరం ఇక ప్రభుత్వానికీ లేని అందున తాము మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు.

శానిటరీ కార్యాలయానికి కూలింగ్ ఫ్రీజర్ వితరణ

విశాలాంధ్ర- విజయవాడ(చిట్టినగర్): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మంచినీటి కూలింగ్ ఫ్రీజర్ ఎంతగానో ఉపయోగపడుతుందని కళ్ళే లలిత చారిట బుల్ ట్రస్ట్ అధినేత కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధి వద్ద గురువారం డివిజన్ శానిటరీ కార్యాలయానికి కళ్ళే నాగేశ్వరరావు కూలింగ్ ఫ్రీజర్ వితరణ చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ చెత్త సేకరణ చేస్తున్న శానిటరీ సిబ్బంది సేవలు ఎనలేనివని కళ్ళే అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనిస్పెక్టర్ పి.రామకృష్ణ,ముప్పూరి హరీష్,సైకం సాయిబాబా, బలుసుపాటి మహేష్ , చల్లగాలి అనీల్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వెనిగండ్ల రాము ప్రచారం

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ రూరల్ మండలంలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము బుధ వారం రాత్రి పర్నాస, చిన్నవాని గూడెం గ్రామాల్లో బాబు ష్యురిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీలతో కలసి వెనిగండ్ల రాము ఇంటింటికి వెళ్ళి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటే ప్రజలు అందించే సంక్షేమ పథకాలు వివారించారు. ప్రజ లందరూ ఎంపీగా వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేగా వెనిగండ్ల రాముని భారీ మెజార్టీలతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడాలి రామరాజు, డాక్టర్ గోర్జి సత్యనారాయణ చల్లగుల్ల ఆదిత్య, పల్లపోతు బసవయ్య, పట్టి మంజయ్య, గంట అక్కయ్య ,జానకీ రామయ్య, కట్టా సుబ్రమణ్యం, మజ్జి శ్రీనివాసరావు ,కొదమల గంగాధర్, శ్రీనివాసరావు, ఇమ్మి డిశెట్టి భాను, బుల్లా కింగ్, గద్దం శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలు పట్టం ఎవరికి కట్టేనో....

- పాత కాపుల మధ్య పోటీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో పాత కాపులే పోటీలో తలపడనున్నారు. మే 13 వ తేదిన జరగ నున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ అధికార పార్టీ అభ్యర్థిగా సింహాద్రి రమేష్‌బాబు, కూటమిలో జనసేన అభ్యర్థిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అందె శ్రీరామమూర్తులు తలపడనున్నారు. వీరు ముగ్గురు 2019 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ పడగా సింహాద్రి రమేష్‌బాబు విజయం సాధించారు. అధికార పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి అవని గడ్డ ఎం.ఎల్.ఏ అభ్యర్థిగా సింహాద్రి రమేష్ బాబును నెల రోజుల క్రితమే ప్రకటించ డంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ నెల 2 వ తేది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల అవనిగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అందె శ్రీరామమూర్తిని ప్రకటించడం, 4 వ తేది గురువారం కూటమిలో భాగంగా జనసేన పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. గత రెండు నెలలుగా కూటమిలో భాగంగా జనసేన పార్టీకి అవనిగడ్డ సీటు కేటా యించడం జరుగుతుందని వార్తలు రావ డంతో ఆ పార్టీ టిక్కెట్ కోసం ఆశావాహులు రోజు రోజుకి చాంతాడులా పెరుగుతూ వచ్చారు. అనూహ్య పరిస్థితిలో మండలి బుద్ధప్రసాద్ జనసేన కండువా కప్పుకుని పార్టీలో చేరడంతో పార్టీ అభ్యర్థిత్వాన్ని పార్టీ అధ్యక్షులు అధికారికంగా ప్రకటించారు. నియోజకవర్గంలో మొత్తం 2,11,108 ఓట్లు ఉండగా, పురుషులు 1,04,037 మంది, స్త్రీలు 1,07,053 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించనున్నారు. వీరు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి. అధి కార పార్టీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు సంక్షేమ పథకాలే విజయానికి దోహ దపడ తాయని, పార్టీ వ్యతిరేక విధానాలు ప్రజలకు వివరించడంతో కూటమి అభ్యర్థిగా విజ యం సాధిస్తానని మండలి బుద్ధప్రసాద్, షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీలో నూ తన ఉత్తేజం వచ్చిందని , తెలంగాణాలో వచ్చి నట్లుగానే ఆంధ్రాలో కూడా కాంగ్రెస్ పార్టీ పవనాలు వీస్తున్నాయని అధికారం చేపట్ట డం ఖాయమని అందె శ్రీరామ మూర్తిలు ఎవరికి వారే ధీమా వ్యక్త పరుస్తున్నారు.

వేసవిలో వృక్షాలు తొలగింపా...?

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ- కోడూరు ప్రధాన పంటకాలువ వెంబడి ఉన్న మహా వృక్షాలను తొలగిస్తున్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని పాదచారులు ఎండ వేడికి తట్టుకోలేక వృక్షాల క్రిందకు చేరడం పరిపాటి. ఈ తరుణంలోనే ఈ వృక్షాలను తొలగించడంతో బాటచారులు ఆందోళన చెందుతున్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు , ప్రతి ఒక్కరూ చెట్లను నాటండి, పర్యావరణాన్ని పరిరక్షించండి అంటూ అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా ఊదరకొడుతూ ఉంటారు. ఈ తరుణంలో వేసవిలోనే చెట్ల తొలగింపు కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టారు. అవనిగడ్డ- కోడూరు ప్రధాన రహదారికి పంట కాలువ వైపు ఉన్న పెద్ద పెద్ద చెట్లను రామచంద్రాపురం నుండి వి కొత్తపాలెం వరకు ఉన్న చెట్లను గత రెండు రోజులుగా తొలగిస్తున్నారు. రహదారికి అడ్డంలేకున్నా చెట్లను తొలగించడంలో ఆంతర్యం ఏమిటో అధికారులకే తెలియాల్సి ఉంది. ఉన్నత అధికారులు ఈ సంఘటనపై చర్యలు తీసుకుని పెద్ద పెద్ద వృక్షాల తొలగింపు కార్యక్రమాన్ని నిలుపుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

బయటపడిన మూడు రాజధానుల గుట్టు

- అమరావతి బహుజన ఐకాస బాలకోటయ్య

విశాలాంధ్ర - విజయవాడ(చిట్టినగర్): ప్రజా రాజధాని అమరావతిలో భూములు ఇచ్చిన రైతులు చేపట్టిన ఉద్యమానికి వ్యతిరేకంగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహంతో, ప్రభుత్వ సొమ్ముతో బాపట్ల ఎంపీ నందిగామ సురేష్ సారథ్యంలో దాదాపు 1300 రోజులపాటు డబ్బులు ఇచ్చి మూడు రాజధానుల గుడారం నిర్వహించారని, ఇప్పుడా గుడారం గుట్టు కాస్త బయటపడిందని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య వ్యాఖ్యానించారు. గురువారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. నిజాన్ని కొంత కాలమే దాచగలరని, పూర్తి కాలం దాచలేరన్న సత్యం మరోమారు రుజువైందన్నారు. బహుజన పరిరక్షణ సమితి పేరుతో రాజధాని బయట ప్రాంతాలకు చెందిన నిరుపేదలకు ఇళ్ల పట్టాల ఆశ పెట్టి మూడు రాజధానుల పేరిట శిబిరం నిర్వహించారని, ఈ విష యాన్ని రాజధాని రైతులతో పాటు తాము వందల సార్లు చెప్పినా, ప్రభుత్వం, చౌకబారు మేధావులు ప్రజలు మూడు రాజధానులను కోరుతున్నారని అసత్య ప్రచారం చేసినట్లు గుర్తు చేశారు. ఈ శిబిరంపైనే దాడికి వెళ్లారని, కృష్ణాయపాలెం గ్రామానికి చెందిన ఎస్సీలపై, ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి, చేతులకు బేడీ వేసి , బస్సుల్లో తిప్పి, 30 రోజులు పాటు జైల్లో పెట్టారని గుర్తు చేశారు. శిబిర నిర్వాహకులు గురున్నాథం తెలుగు దేశం పార్టీలో చేరుతూ, ప్రభుత్వం తమను నమ్మించి శిబిరం పెట్టేలా చేసిందని, తామంతా మోసపోయామని చెప్ప టమే మూడు రాజధానుల శిబిరం లోగుట్టుగా ఆయన అభిప్రాయపడ్డారు. మూడు రాజధానుల మూర?పు విధా నాలతోనే వైకాపా అధికారాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, చేతులు కాలాక ఆకులు పట్టుకొని లాభ మేమీ ఉండదన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాంతమూ, మూడు రాజధానులు కావాలని కోరుకోవడం లేదని, కేవలం మూడు ప్రాంతాల్లో విభజన మంటలు రాజేసి, అందులో రాజకీయ చలి కాగేందుకు ముఖ్యమంత్రి తపన పడ్డారని చెప్పారు. మూడు ప్రాంతాల మధ్య భావోద్వే గాలు రెచ్చ కొట్టి, అమరావతిని తద్వారా తెలుగుదేశం పార్టీని బూచిగా చూపించి, మరోమారు ఓట్లు కొల్లగొ ట్టాలనే దామన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి ఐదేళ్లపాటు మూడు ముక్కలాటకు కుట్రలు చేసినట్లు ఆయన ధ్వజమెత్తారు.

పేదల పక్షపాతి 'చింతపల్లి'

విశాలాంధ్ర- గన్నవరం: పేదల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన కామ్రేడ్ చింతపల్లి లక్ష్మరాయుడు అని ప్రముఖ వ్యాపార వేత ముక్కమాల సురేంద్ర బాబు అన్నారు. గురువారం గన్నవరం మండలంలోని బుద్దవరం గ్రామ శివారు రాజీవ్ కాలనిలో కామ్రేడ్ చింతపల్లి లక్ష్మరాయుడు 4 వ వర్ధంతి గండికోట సీతారామయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా ముక్కమాల సురేంద్రబాబు పాల్గొని మాట్లాడుతూ బుద్దవారం గ్రామంలో సామాన్య రైతు కుటంభంలో కామ్రేడ్ చింతపల్లి పాపారాయు డు, లక్ష్మరాయుడు జన్మిచి కమ్యూనిస్ట్ పార్టీలో పనిచేసారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం లో గన్నవరం ప్రాంతంలో అమరుడైన చింతపల్లి పాపారాయుడు అన్నారు.ఆనాటి నుండి ఉమ్మడి కమ్యూనిస్టుగా కాట్రగడ్డ పెద్దవెంకట్రాయుడు గొంది వెంకటేశ్వరవు తో పని చేసిన లక్ష్మరాయు డు.ఆనాడు బుద్దవారం గ్రామ పెద ప్రజల కోసం ఇళ్ల స్థలాలు కోసం పొరటం చేసారని అన్నారు. దాన్ని ఫలితమే రాజీవ్ కాలనీ ఏర్పడిందని అన్నారు. తన తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా జీవించారని అన్నారు. తొలుత చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమం లో బుద్దవారం సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు నక్క కృష్ణ,వార్డు సభ్యులు ముద్రబోయిన సుబ్బారావు,ముక్కమాల పెద్దబ్బాయి, నాగేశ్వరవు,,మహిళ సంఘం అధ్యక్షురాలు గండికోట రంగమ్మ, షేక్ సుల్తాన్,యం సద్దాలక్ష్మిమాదిగ, దేవస్థానం కమిటీ ప్రెసిడెంట్. కర్నాటి నాగార్జున,బద్దారబోయిన శ్రీనివాసరవు, తదితరులు పాల్గొన్నారు.

నా రాజకీయ ఎదుగుదల ఓర్వలేక తప్పుడు కేసులు

- వైసీపీ నాయకుడు వెంపటి సైమన్

విశాలాంధ్ర - గుడివాడ : తన రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక తనపై తప్పుడు కేసులు పెట్టినట్లు వైసిపి జిల్లా నాయకుడు వెంపటి సైమన్ అన్నారు. గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ప్రభు టిస్టాల్ వద్ద అయన విలేకర్లుతో మాట్లాడుతూ వైసిపి పార్టీలో తన ఎదుగుదల ఓర్వలేక తమ సామాజికవర్గనికి చెందిన వెల్పూల నాగబాబు తనపై ఉదోగ్యలు ఇపిస్తాని ఒక వక్తి వద్ద డబ్బులు తీసుకున్నట్లు తప్పుడు కేసులు పెట్టాడం జరిగిందన్నారు. ఈ విషయంలో పోలీసులు విచారణ జరిపి నిజాలు బయట పెట్టాలన్నారు. ఇలాంటి కేసులు పెట్టిన నాగబాబుపై పరువు నష్టం దావాను వేయండం జరిగుతుందన్నారు.

కంచడంలో తాగునీటి బోర్ వెల్ ఏర్పాటు

విశాలాంధ్ర - బంటుమిల్లి : కంచడం గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు కృష్ణాజిల్లా ప్రజాపరిషత్ నిధుల నుండి మంజూరైన 5 లక్షల రూపాయల ఖర్చుతో గ్రామంలో తాగునీటి కోసం బోర్ వెల్ ను గురు వారం వేయడం జరిగిందని కంచడం సర్పంచ్ బండారు చంద్రశేఖర్ ఆనందం వ్యక్తం చేశారు .ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లడుతూ మండల శివారు గ్రామమైన కంచడం గ్రామం లోని మంచినీటి చెరువు ఫీల్టర్ బెడ్స్ రిపేరు రావడంతో దుర్వాసన వెదజల్లే నీరు చెరువు నుండి రావడంతో గ్రా మస్తులకు తాగునీటి కష్టాలు ప్రారంభ మయ్యాయన్నారు .ఎన్నిసార్లు అధికా రుల దృష్టికి ,ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోయిందని అన్నారు .గత రెండు నెలల క్రితం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి తిరిగి గ్రామస్తుల ప్రధాన తాగునీటి సమస్యను తెలుసుకున్న అప్పటి పెడన నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ,ప్రస్తుత వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఉప్పాల రాము స్పందించారన్నారు .అనంతరం కృష్ణా జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు ఉప్పాల హారిక దృష్టికి తీసుకువెళ్లి గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కరానికి జిల్లా పరిషత్ నిధుల నుండి 5 లక్షల రూ పాయలను మంజూరు చేయించిన తర ణంలో ఈ రోజు గ్రామంలోని తాగు నీటి చెరువు వద్ద 400 అడుగుల వరకు ఈ రోజు బోర్ వేయడం జరి గిందని అన్నారు .చిరకాలంగా అపరి ష్కృతంగా మారిన తాగునీటి సమస్యకు పరిష్కరం చూపిన ఉప్పాల రాము కు ,జడ్పి చైర్మన్ ఉప్పాల హారిక కు గ్రామ ప్రముఖులైన ఎంపిటీసీ పాపాని భగ వాన్ ,పిఏసియస్ బ్యాంక్ అధ్యక్షులు గంథం శేషగిరిరావు ,పాలకేంద్రం అధ్యక్షులు పాపాని ప్రసాద్ ,పుప్పాల కోటేశ్వరరావు ,యార్లగడ్డ శివ ,ఎద్దు శేఖర్ ,ఎద్దు శాంతారావు ,గ్రామస్తులు ఆనందవదనంతో కృతజ్ఞతలు తెలిపారు.

కొడాలి నాని ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - గుడివాడ : మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(నాని) బుధవారం రాత్రి స్థానిక 29వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి వెళ్ళి గత 20 సంవత్సరా లుగా గుడివాడ అభివృద్ధికి చేసిన పనులు చూసి, వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో ప్రతి ఇంటికి అందించిన సంక్షేము గుర్తు పెట్టుకుని మళ్ళీ వైసీపీ అధికారంలోకి తీసుకు రావలని కోరారు. పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు మండలి హను మంతరావు, పాలేటి చంటి, ఎంపి నారాయణరెడ్డి, దుక్కి పాటి శశిభూ షణ్, అడబాల అప్పారా వు, బోయిన వీరరాఘవయ్య, దాసు, శౌంతి నాంచారయ్య, బలగా చైతన్య సుధా, వెంపటి సైమన్, చుండురి శేఖర్, ఆంజనేయప్రసాద్, రమణకు మార్, కృష్ణకిషోర్ ,రావుల కొల్లు సుబ్ర మ ణ్యం, రావులకొల్లు నాగమల్లేశ్వ రరా వు, తోటా శివాజీ, రాంబాబు, రవీ, నరసింహారావు, అప్పారావు, మందాది శ్రీను, పర్వతనేని ఆనంద్, పండు , పంచకర్ల వెంకట్ పాల్గొన్నారు.

ఎవరి పాత్ర ఎంత...? ఏ మేరకు గల్లంతయ్యాయి...?

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలపరిషత్తులో నిధుల వినియోగం విషయమై రోజుకో ప్రచారం వెలుగుచూస్తోంది. తాజాగా ఒకరు చేయాల్సిన పనులను వారికి బదులుగా మరొకరు నిర్వర్తించారని, నిధుల దుర్వినియోగంలో ఒకరి పాత్ర మరొకరు పోషించటమే ప్రధాన కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలపరిషత్తు నిధుల వినియోగానికి సంబంధించిన పుస్తకాలు, బ్యాంకు ఖాతాలు, చెక్కు పుస్తకాల అజమాయిషీ ప్రధానంగా కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి వద్ద ఉంటుంది. ఇందుకు సంబంధించిన ప్రతి వివరాన్ని సీనియర్ అసిస్టెంట్, ఎంపీడీవోలకు తెలియజేసి, వారి లిఖితపూర్వక (సంత కం) అనుమతితో నిధులు ఖర్చు చేయాల్సి ఉంది. ఈ వ్యవహారాన్ని ఎంపీపీ పర్యవేక్షించాల్సి ఉంటుంది. విస్సన్నపేటలో గత కొన్ని సంవ త్సరా లుగా ఇందుకు భిన్నంగా ఈ వ్యవ హారాల న్నింటినీ ఎవరికీ సంబంధం లేకుండా ఒక చిరుద్యోగి నిర్వర్తించారని తెలుస్తోంది. సదరు ఉద్యోగి మండల స్థానికుడు కావటం, అధికారుల, రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండటంతో పెద్దమొత్తం నిధులు పక్కదారి పట్టాయని విమర్శలు వినిపిస్తున్నాయి. 1.7.2022వ తేదీ నుంచి 1.5.2023వ తేదీ వరకు తిరువూరుకు చెందిన ఒక ఉద్యోగికి అధికారులు ఇక్కడి బాధ్యతలు అప్పగించగా, అతని స్థానంలో అతనికి బదులుగా స్థానికుడైన మరో ఉద్యోగి ఈ బాధ్యతలు చూశారని తెలిసింది. రాజకీయ అండతో ఇక్కడి బాధ్యతలను శాశ్వతం చేసు కున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో 19.03.23వ తేదీన సీఎంజగన్ తిరువూరులో సభ నిర్వ హించగా, ఇందు నిమిత్తం నిబంధ నలకు విరుద్ధంగా పెద్దమొత్తం నిధులు ఖర్చు చేసినట్లు సమాచారహక్కు చట్టం ద్వారా వెల్లడయ్యింది. ఏఏ నిమిత్తం నిధులు పక్కదారి పట్టించారనే విష యాలు విచారణలో తెలియాల్సి ఉంది.

ఇంత కాలం గుడివాడపై ఎందుకు ప్రేమలేదో...

- మండలి హనుమంతరావు

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ ప్రజలకు నీళ్ళు రాకుండ అడ్డుకుంట్టున్న వ్యక్తులు కొడాలి నానిపై నీరు సరఫరపై ఆవాకులు పేలడం విడ్డురంగా ఉందని జిల్లా వైసీపీ నాయకుడు మండలి హను మంతరావు అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని వైసిపి ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పట్టణాధ్య క్షుడు గొర్ల శ్రీను, నందివాడ ఎంపిపి పెయ్యిల ఆదాంతో కలసి మండలి హను మంతరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా సొంత డబ్బు వెచ్చించి నీటి సరఫర కోసం ట్యాకర్లు దారా తాగునీరు అందిస్తున్న భగీరదుడు కొడాలి నాని అన్నారు. ఇక్కడే పుట్టి ఇక్కడ ప్రజల సంక్షేమం కోసం అహర్నిసలు కృషి చేస్తున్న వ్యకి ఎవరో ప్రజలకు తెలుసున్నారు. ప్రతి పక్షంలో ఉండి కూడ అప్పటి ముఖ్యమంత్రి రాజాశేఖరరెడ్డి కలసుకు నేందుకు గుడివాడ నుండి హైదరబాద్ వరకు ఇంటి స్థలాల కోసం, తాగునీరు నీటి నివారణ తొలగించేందుకు 118 ఏకారలలో కొత్త పంపుల చేరువును ఏర్పాటు చేసిన వ్యక్తి నాని అన్నారు. డబ్బుతో ఇచ్చి సీటు తెచ్చు కున్న వ్యక్తులు, అదే డబ్బుకు అమ్ముడు పోయిన వ్యక్తులు నానిపై విమర్శలు చేయడం అవివేకమన్నారు. గుడివాడలో పేద కుటుంబాల కోసం సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమలు చేసిన వ్యక్తి కాబ్బటే 4సార్లు ఎమ్మెల్యేగా కొడాలిని ప్రజలు అదరరిస్తున్నరన్నారు. ఈ ఎన్నికల్లో కొడాలి నాని 30వేల మేజార్టీతో గెలుస్తారని దీమాను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు అల్లం రామోహనరావు, షేక్ బాజీ, కొర్నిపాటి గణపతి, తదితరులు పాల్గొన్నారు.

'మండలి' అభిమానులు సంబరాలు

విశాలాంధ్ర- అవనిగడ్డ : నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌ను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఖరారు చేయడంతో అవనిగడ్డలో భారీ ఎత్తున ఆ పార్టీ అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. మండలికి అభ్యర్థిత్వం ఖరారు అయినట్లుగా ప్రచార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న ఆ పార్టీ నేతలు, అభిమానులు పెద్ద ఎత్తున మండలి స్వగృహానికి చేరి మండలి తనయుడు మండలి వెంకట్రామ్‌కు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి ఆ ఇంటి ఆవరణలో పెద్ద ఎత్తున టపాసులను పేల్చి సంబరాలను జరుపుకున్నారు. కూటమి అభ్యర్థిగా మండలిని ప్రకటించడంతోనే విజయం సాధించినట్లయ్యిందని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వైఫల్యాలను ఎండగట్టి కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని అన్నారు.

వైభవంగా గో వృషభ కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర- అవనిగడ్డ : మాదివాడ వారి ఇంట గో వృషభ కళ్యాణ మహోత్సావాన్ని వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని వేకనూరు కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలో గురువారం మాదివాడ వెంకటేశ్వరరావు, పద్మావతి దంపతులు లోక కళ్యాణార్ధం బ్రహ్మశ్రీ పాకలపాటి రామచంద్రరావు సిద్ధాంతి బ్రహ్మత్వంలో గో వృషభ కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు నిర్వహించిన కళ్యాణంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ప్రభావతి వర్ధంతి

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమ గాంధీ దివంగత మంత్రి మండలి వెంకట కృష్ణారావు సతీమణి ప్రభావతి దేవి 4వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభావతి చిత్రపటానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు, సాధువులకు 80 మందికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీ అధినేత మత్తి శ్రీనివాసరావుచ మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్‌రావు, అడపా శ్రీనివాసరావు, పంచాయితీ మాజీ వార్డు సభ్యులు మైలా హరిబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

జనసేన ప్రతినిధి పదవికి రాయపూడి రాజీనామా

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి పదవికి రాయపూడి వేణుగోపాలరావు రాజీనామా చేసినట్లు తెలిపారు. గురువారం అవనిగడ్డ నియోజకవర్గం అవనిగడ్డ జనసేన పార్టీ అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్‌ను ప్రకటించడంతో రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 2022లో ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం జరిగిందని, ప్రస్తుతం ఆ పదవికి రాజీనామా చేస్తున్నానని, ఈ విషయం వాట్సప్ ద్వారా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు పంపించానన్నారు. నా మిత్రులు, శ్రేయోభిలాషులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ మిడియా సమావేశం ద్వారా త్వరలో తెలియచేస్తామన్నారు.

ప్రకటన

నా క్లయింటు అయిన ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ అర్బన్, దేవినగర్, 5వ లైన్, డోర్ నెం.42-2/1-226/1 కాపురస్తులు శ్రీ నందమూరి కోటేశ్వరరావు గారి కుమారుడు నందమూరి పూర్ణచంద్రరావు గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా :

1) నాక్లయింటు ఐటం నెం.1: అస్తిని ప్రకాశంజిల్లా, దర్శి, పుచ్చలమెట్ట, అద్దంకి రోడ్ కాపురస్తులు పాల్యం హుస్సేన్ గారి భార్య పాల్యం రమీజ్ గారి నుండి కృష్ణాజిల్లా, కంకిపాడు, సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా కంకిపాడు మండలం, రెవెన్యూ సర్వే నెం.7/1, చ.గ.161.66 నివేశన స్థలము లేక చ.మీ. 135.14ళ్లు దాఖలా స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును, సదరు స్థలముపై గల యావత్ ఈజిమెంట్ హక్కులతో సహా దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు క్రయము పొందుటకు విక్రయ ఖరారు అగ్రిమెంట్ ది.14-03-2024న పొంది కొంత మొత్తము చెల్లించియున్నారు. మిగిలిన క్రయ ధనమును గడువులోపల చెల్లించి సక్రమమైన దస్తావేజు వ్రాయించు కొనుటకు ఏర్పాటైయున్నారు. గతంలో నాక్లయింటు సదరు పాల్యం రమీజా గారి వద్ద నుండి షెడ్యూలాస్తికి సంబంధించి ఉత్తరం దిక్కున గల కొంత స్థలమును కొనుగోలు చేసి విక్రయ దస్తావేజును పొందియున్నారు.

2) నాక్లయింటు ఐటం నెం.2: అస్తిని కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, కంకిపాడు వాస్తవ్యులు షేక్ ఖాసిం సాహెబ్ గారి భార్య షేక్ ఫాతిమున్నీసా గారి వద్ద నుండి కృష్ణాజిల్లా, కంకిపాడు, సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా కంకిపాడు మండలం, రెవెన్యూ సర్వే నెం.7/1 దాఖలా చ.గ.176.37 లేక చ.మీ. 147.44ళ్లు దాఖలా స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును, సదరు స్థలముపై గల యావత్ ఈజిమెంట్ హక్కులతో సహా దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు క్రయము పొందుటకు విక్రయ ఖరారు అగ్రిమెంట్ ది.14-03-2024న పొంది కొంత మొత్తము చెల్లించియున్నారు. మిగిలిన క్రయధనమును గడువులోపల చెల్లించి సక్రమమైన దస్తావేజు వ్రాయించు కొనుటకు ఏర్పాటైయున్నారు.

కావున నాక్లయింటు సదరు ఆస్తి ఐటం నెం.1&2కు క్రయం గురించి గానీ ఎవరికైనా ఎటువంటి తనఖా, క్లెయిమ్స్, ఛార్జీలు, హక్కులు, వగైరా అభ్యంతరములు లేదా ఆక్షేపణలు ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజులలోగా నాక్లయింటుకు గానీ, నాకు గానీ రిజిస్టర్ పోస్టు ద్వారా తెలియపరచగలరు లేనిచో, దిగువ షెడ్యూలు ఆస్తులను (ఐటం నెం.1&2 ఆస్తులను) నిర్వివాదమైనదిగా పరిగణించి, సదరు అమ్మకందారుల నుండి యింట రిజిస్టర్ విక్రయ దస్తావేజులు పొందగలరనిన్నీ, తదుపరి వచ్చు యెట్టి క్లెయిములు లేదా అభ్యంతరములు నాక్లయింటు హక్కులను ఏవిధముగానూ బైండ్ చేయజాలవనిన్నీ తెలియజేయడమైనది.

ఐటం నెం.1 - షెడ్యూలు: కృష్ణాజిల్లా, కంకిపాడు శ్రీ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, కంకిపాడు మండలం, కంకిపాడు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన కంకిపాడు గ్రామ డోర్.నెం.1-85/2రుకు సమీపమున గల రీ సర్వే నెం.7/1రు దాఖలా చ.గ.161.66లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : తూర్పు: పంచాయితీ రోడ్డు, అ.27.01/2 అం.లు, దక్షిణం: చెట్లూరి బాలకృష్ణ గారి ఆస్తి, అ.53.6లు, పడమర: షేక్ ఫాతి మున్నీసా గారి ఆస్తి, అ.27.01/2 అం.లు, ఉత్తరం: లోగడ నేను మీరు విక్రయించి స్వాధీనపరచిన స్థలము, అ.54.3లు. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.161.66 లేక చ.మీ.135.14ళ్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము.

ఐటం నెం.2 - షెడ్యూలు: కృష్ణాజిల్లా, కంకిపాడు శ్రీ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, కంకిపాడు మండలం, కంకిపాడు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన కంకిపాడు గ్రామ డోర్. నెం.1-85/2రుకు సమీపమున గల రీ సర్వే నెం.7/1రు దాఖలా చ.గ.176.37లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు: మీ తాలూకు ఆస్తి కొంతవరకు, పాల్యం రమీజా గారి ఆస్తి కొంతవరకు, అ.51.6అం.లు, దక్షిణం: చెట్లూరి బాలకృష్ణ గారి ఆస్తి, అ.30.4 అం.లు, పడమర: గొట్టిపాటి పద్మజ గారి ఆస్తి, అ.52.4 అం.లు, ఉత్తరం: కొత్తపల్లి సరస్వతి గారి ఆస్తి, అ.30.10 అం.లు. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.176.37 లేక చ.మీ. 147.44ళ్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము.

పెనుమాల రాంబాబు, న్యాయవాది & నోటరీ
డోర్ నెం.23-39-42, లక్ష్మీనగర్,
విజయవాడ సత్యనారాయణపురం, విజయవాడ-11
ది.4-4-2024 సెల్: 9440532654, 9248529999

ముసుగు పడింది...

- విశాలాంధ్ర కథనంతో స్పందించిన అధికారులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట ప్రధాన సెంటర్‌లో గాంధీబొమ్మ వద్ద పలు రాజకీయపార్టీలకు చెందిన గుర్తులు బహిరంగంగా ప్రదర్శితమవుతున్న విషయమై మంగళవారం 'విశాలాంధ్ర' పత్రికలో 'కోడ్ అమలు తీరు ఇంతేనా...?' శీర్షికతో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. ప్రధాన సెంటర్‌లో కనిపిస్తున్న పార్టీ, ఎన్నికల గుర్తులపై ముసుగులు తొడగాల్సిందిగా ఆదేశాలివ్వటంతో పంచాయతీ సిబ్బంది బుధవారం ఆయా గుర్తులపై ముసుగులు ఏర్పాటు చేశారు.

ఇండియా కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలి: లింగం ఫిలిప్

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్: రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని మచిలీపట్నం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి లింగం ఫిలిప్ పిలుపునిచ్చారు. గురువారం మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ మతిన్, ఫిలిప్ ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫిలిప్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ దేశాన్ని సర్వ నాశనం చేసిందని, వారి నుండి దేశాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి భారతీయునిపై ఉందని, దాని కొరకు ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. అబ్దుల్ మతిన్ తోపాటు కాంగ్రెస్ నాయకులు కోకా పని భూషణ్, నల్ల బొల్లి కుమారి, నల్లబొల్లి శామ్యూల్, రజియా సుల్తానా, తదితరులు ఉన్నారు.

ఎన్టీపీసీ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్ చెరుకూరి

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : పశ్చిమ బెంగాల్, బోల్ పూర్లో మార్చి 28వ తేదీ నుండి ఏప్రియల్ 5వ తేదీ వరకు జరుగుచున్న 4వ యన్టిపిసి నేషనల్ ఆర్చరీ టోర్నమెంట్లో చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందు తూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆర్చర్ రికర్వ్ విభాగం సబ్-జూనియర్ బాలికల కేటగిరిలో తన సత్తా చూపించి చాంపియన్ గా నిలిచింది. రికర్వ్ బాలికల విభాగం సబ్ జూనియర్ కేటగిరిలో ఫైనల్కు చేరి ఫైనల్లో మధ్యప్రదేశ్కు చెందిన జాహ్నవి దేష్ ముఖ్ తలపడి 5-5 స్కోర్ టై బ్రేక్ కాగా, టైలో 10-9 తేడాతో విజయం సాధించి సబ్ - జూనియర్ బాలికల విభాగంలో చాంపియన్ గా గెలిపొందినది. యుక్తశ్రీ 2023-24 సంవత్సరంలో రాయ్పూర్లో జరిగిన సబ్-జూనియర్ జాతీయ ఆర్చరీ చాంపియన్షిప్లో ఇప్పటికే చాంపియన్గా తన సత్తా చాటింది. ఈ ర్యాంకింగ్ టోర్నమెంట్ ద్వారా మరోసారి తన సత్తాను చూపించి చాంపియన్ గా కొనసాగిస్తూందని, ఈ టోర్నమెంట్లో కోచ్గా వ్యవరిస్తున్న కోచ్ నవీన్కుమార్కు చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ అధ్యక్షులు, ఛీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ అభినందనలు తెలియజేసినారు.

ఇండియా స్కూల్ ఫైనాన్స్ కంపెనీ స్కూల్ పోర్ట్ పోలియో విజయవంతం

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ : ఇండియన్ స్కూల్ ఫైనాన్స్ కంపెనీ (ఐ ఎస్ ఎఫ్ సి) స్కూల్ పోర్ట్ ఫోలియోను కొనుగోలు ప్రక్రియను విజయ వంతంగా పూర్తి చేసినట్లు ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి) అయిన వర్తన ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వర్తన సీ.ఈ.ఓ. అండ్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ హార్డ్ గ్రేవ్ ఈ స్వాధీనం గురించి మాట్లాడుతూ, "దేశంలోని 350 మిలియన్ల యువతకు నాణ్యమైన విద్యను అందించడానికి భారతదేశంలోని పాఠశాలలు బాగా మద్దతునిస్తాయని నిర్ధారించడానికి మా ప్రయాణంలో మరొక ముఖ్యమైన దశ వర్తన లోకి ఐ.ఎస్.ఎఫ్.సి పోర్ట్ ఫోలియోను తీసుకోవడం, ఐ.ఎస్.ఎఫ్.సి తో మా సంబంధం పూర్తి స్థాయికి చేరుకోవడం విశేషమన్నారు. తదుపరి తరం మార్గదర్శక కార్యక్రమాలకు మద్దతు అవసరమని, ఈ ఉత్ప్రేరక మూల ధనాన్ని రీసైకిల్ చేయడంలో సహాయం చేయడంలో మేం ఒక చిన్న పాత్రను పోషించడం పట్ల సంతోషిస్తున్నామన్నారు.ఐ.ఎస్.ఎఫ్.సి సీ.ఈ.ఓ. సందీప్ విరా?రే ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఇది ఒక శ్రేష్టమైన లావాదేవీ కావచ్చున్నారు. ఇక్కడ ప్రభావవంతమైన సంస్థ ఒక ఉత్పత్తి విభాగాన్ని సృష్టించడం, స్థిరీకరించడం మరియు కస్టమర్ - ఉద్యోగుల సంబంధాన్ని కొనసాగించడానికి అత్యంతగా ఇష్టపడే సంస్థకు వృద్ధి బాధ్యతను అప్పగించడంలో సహాయపడుతుందన్నారు. రెండు సంస్థల ఉమ్మడి బలాలు, భాగస్వామ్య అంకితభావం ఒక ఆశాజనక భవిష్యత్తుకు వేదికను నిర్దేశించాయి, చివరికి ఇది దేశంలో విద్యా రంగం అభివృద్ధికి దోహదపడిందనీ వివారించారు.

మాదిగ జాతి మనువాద పార్టీల విషకౌగిలిలో పడవద్దు:ఉసురుపాటి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మనువాద సంస్కృతిని తగలబెట్టిన అంబేద్కర్ వైపా, మనువాద రాజకీయ పార్టీలకు మద్దతు ఇస్తున్న వ్యక్తి వైపా అనేది మాదిగ సమాజం ఆలోచించి తేల్చుకోవలసిన సమయం ఆసన్నమైందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ తెలిపారు.గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా బిజెపి,టిడిపి పార్టీలు వర్గీకరణ అనే అంశాన్ని మళ్ళీ తెరమీదకి తెచ్చి మాదిగల ఓట్లను కొల్లగొట్టడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఈ విషయంలో మాదిగలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చిన బిజెపి పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న వర్గీకరణ సమస్యను పార్లమెంటులో చట్టబద్ధత కల్పించకుండా సుప్రీంకోర్టుకు నెట్టు వేయడం అంటే మాదిగలను మోసం చేయడమే అవుతుందన్నారు. అలాంటి పార్టీకి మాదిగలు ఎందుకు ఓట్లు వెయ్యాలి అని ప్రశ్నించారు. బిజెపి పార్టీ కులాల పేరుతో మతాల పేరుతో దాడులు హత్యలు, అత్యాచారాలు ముస్లిములపై దాడులు చర్చిలపై క్రైస్తవులపై విచక్షణ రహితంగా ఆడ,మగ అనే తేడాతెలియకుండా దాడులకు పాల్పడుతున్నందుకు ఓటు వేయాలని నిలదీశారు.ఎవరి స్వలాభం కోసమో మాదిగ జాతిని మనువాద పార్టీల విష కౌగిలిలో చేర్చాలని చేస్తున్న ప్రయత్నాల తిప్పుగొట్టే విధంగా మాదిగలు ఆలోచన చేయాలని కోరారు. 2014 ఎన్నికల్లో మాదిగల అండతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వర్గీకరణను అంశం పరిష్కరించకుండా మా నాయకులు,కార్యకర్తలపై అనేక విధాలుగా నిర్బంధాలను ప్రయోగించి వేలాదిమంది కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారన్నారు. మాదిగల స్వేచ్ఛను అభివృద్ధిని హరించారన్నారు అటువంటి వ్యక్తికి మాదిగలు మద్దతు ఇవ్వాలా అని ప్రశ్నించారు.చంద్రబాబు ఏర్పాటు చేసుకున్న ఏజెంట్లు ద్వారా ఓట్లు రావని స్పష్టం చేశారు. మనువాద బీజేపీ పార్టీలో టిడిపి జనసేనకు ఓటు వేస్తే ఎస్సీ ఎస్టీ మైనార్టీలు క్రైస్తవ వర్గాలు తమ గొంతు తామే కోసుకోవడం అవుతుందన్నారు. మతోన్మాద శక్తులు రెచ్చగొట్టి అధికారాన్ని చేజిక్కించుకునే ప్రయత్నాలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో-కన్వీనర్‌లు మానికొండ శ్రీధర్ మాదిగ,లామ్ డేనియల్ మాదిగ,వైయస్ రాజు మాదిగ,పానుగంటి షాలెం రాజు మాదిగ,మారాబత్తుల గోపాల్ మాదిగ,మల్లేష్ మాదిగ అవినాష్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు నిస్వార్థ ప్రజాసేవకులు

- ప్రజలకు అందుబాటులో ఉండే వారికే పట్టం కట్టండి
- దేశ, రాష్ట్ర అభివృద్ధి ఇండియా కూటమితోనే సాధ్యం
- పశ్చిమ నియోజకవర్గంలో సీపీఐ అభ్యర్థిని గెలిపించండి
- జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కమ్యూనిస్టులు నిస్వార్థ ప్రజాసేవకులని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. ఇండియా కూటమి బలపరిచిన పశ్చిమ నియోజకవర్గంలో సీపీఐ అభ్యర్థి జి కోటేశ్వరరావు గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం విజయవాడ 43వ డివిజన్ ఊర్మిళ నగర్ లోని పోలేరమ్మ గుడి వద్ద నుండి ఎన్నికల ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో కమ్యూనిస్టులు చేసిన అభివృద్ధి నేటికి నిలిచిపోయిందన్నారు. హంగు ఆర్భాటలు లేకుండా నిజమైన ప్రజాసేవ చేసిన చరిత్ర కమ్యూనిస్టులదే అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే జీ.కోటేశ్వరరావు గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో ఉన్న తనకు నియోజకవర్గ సమస్యల పట్ల అవగాహన ఉందన్నారు. తనకు అకావశం కల్పిస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానన్నారు. నియోజకవర్గంలో ఎన్నికలకు డబ్బు మూటలతో వచ్చే వారిని నమ్మి విలువైన ఓటు వేస్తే ఐదేళ్లు అల్లాడాల్సిన పరిస్థితి ఏర్పడిదన్నారు. డబ్బు ఖర్చు చేసిన వారు ప్రజా సమస్యలు పట్టించుకోరని, స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేసే కమ్యూనిస్టులను గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలకు ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరరావు, కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, బుట్టి రాయప్ప, మూలి సాంబశిరావు, తాడి పైడయ్య, కొట్టు రమణారావు, నగర కార్యవర్గ సభ్యులు డీవీ.రమణబాబు, కేవీ.భాస్కరరావు, సంగుల పేరయ్య, తూనం వీరయ్య, ఓర్సు భారతి, కంచర్ల నాగేశ్వరరావు, సింగరాజు సాంబశివరావు, డీ.సీతారావమ్మ, నాయకులు ఉప్పాలపాటి శివప్రసాద్ రాజు, టీ.పూర్ణయ్య, బాపనపల్లి ఆంజనేయులు, తమ్మిన దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలతో వ్యాపారాలు కుదేలు

- కార్పొరేట్లకే మేలు
- నిరంతరం అందరికి అందుబాటులో ఉంటా
- పశ్చిమ సీపీఐ అభ్యర్థి జీ.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బీజేపీ విధానాలతో వ్యాపారులు కూదేలు అయ్యారని, రాష్ట్రంలో అరాచాక పాలన సాగిస్తున్న వైసీపీ అభ్యర్థిని ఓడించాలని ఇండియా కూటమి బలపరిచిన పశ్చిమ సీపీఐ అభ్యర్థి జీ.కోటేశ్వరరావు అన్నారు. గురువారం సాయంత్రం కాళేశ్వరరావు మార్కెట్ శివాలయంవీధిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపారులకు ఎవరికి ఏసమస్య వచ్చినా చిత్తశుద్ధితో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి వ్యాపారికి సీపీఐ ఎల్లప్పుడు అండగా ఉందని చెప్పారు. బీజేపీ పాలనలో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని చెప్పారు. దేశ ప్రధాని అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలో ఎంతో అర్భాటంగా ప్రకటించిన మేకిన్ ఇండియా నినాదం కాస్తా జోకిన్ ఇండియా మారిందని చెప్పారు. మేకిన్ ఇండియా వల్ల దేశం ఒక్క అడుగుకూడా ముందుకెయ్యపోగా వందల అడుగులు వెనక్కి పోయిందని తెలిపారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడి నట్టు వ్యాపారాలు అవసానదశకు చేరుకున్నాయన్నారు.ఇటు సామాన్యు లకు, మధ్య తరగతి ప్రజలకు జీఎస్టీ భారంగా మారిందన్నారు. శ్రామిక వర్గం ఆదాయాలు పెరగవని, పెరగడం లేదని తెలిసి కూడా భారమంతా శ్రామిక వర్గమే అంతిమంగా భరించాల్సి వస్తుందన్నారు. పెట్రోల్, గ్యాస్ జీఎస్టీ ధరలు అడ్డూఅదుపు లేకుండా పోయిందన్నారు. అలాంటి బీజేపీ అభ్యర్థిని ఓడించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో ఈ ఐదేళ్లు వైసీపీ పాలన అరాచకం సాగిందన్నారు. రాజధాని లేకుండా చేసిందని అన్నారు. ఇక నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం అన్నారు. నిస్వార్థ ప్రజా సేవకులు కమ్యూనిస్టులు, ప్రజలకు అందుబాటులో ఉండే వారికి పట్టం కట్టాలని చెప్పారు. దేశ, రాష్ట్ర అభివృద్ధి ఇండియా కూటమితోనే సాధ్యం అన్నారు. బీజేపీ, వైసీపీ ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరరావు, ఏఐటీయూసీ నగర కార్యవర్గ సభ్యులు మూలి సాంబశివరావు, నగర అధ్యక్షుడు కేఆర్.ఆంజనేయులు, సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడయ్య, కేవీ.భాస్కరరావు, కొట్టు రమణారావు, మహిళా నాయకులు పంచదార్ల దుర్గాంబ, ఓర్సు భారతీ తదితర నాయకులు పాల్గొన్నారు.

సమన్వయంతో అంతర్రాష్ట్ర సరిహద్దులో పటిష్ట నిఘా

- నగదు, మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు

-కలెక్టర్ ఢిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ: స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత వాతావరణంలో ప్రలోభాలకు తావులేని వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు కృషిచేయడం జరుగుతోందని.. అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి ప్రత్యేక చెక్‌పోస్టులతో నిఘాను పటిష్టం చేసినట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. గురువారం తిరువూరు, రాజుపేట శ్రీరస్తు కన్వెన్షన్ సెంటర్‌లో ఎన్‌టీఆర్ జిల్లా, ఖమ్మం జిల్లాల అంతర్రాష్ట్ర సరిహద్దుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెండు జిల్లాల కలెక్టర్లు ఎస్.ఢిల్లీరావు, వి.పి.గౌతమ్, ఎన్‌టీఆర్ జిల్లా సీపీ కాంతిరాణా టాటా, ఖమ్మం జిల్లా సీపీ సునీల్ దత్‌తో పాటు సరిహద్దు నియోజకవర్గాల ఆర్‌వోలు, రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, రవాణా, ఐటీ, కమర్షియల్ ట్యాక్స్, జీఎస్‌టీ, అటవీ, బ్యాంకింగ్ తదితర శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు వెంబడి నగదు, మద్యం, గంజాయి, విలువైన వస్తువులు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో ఇప్పటికే తీసుకున్న చర్యలు, కొనసాగించాల్సిన చర్యలు, రెండు జిల్లాల మధ్య సమన్వయం, సహకారంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ ఎథికల్ ఓటింగ్‌తో పాటు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో ఆ దిశగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాజుపేట అష్టలక్ష్మీ టెంపుల్ చెక్‌పోస్టు, గంపలగూడెం రాజవరం చెక్‌పోస్టు, నూతిపాడు చెక్‌పోస్టులతో పాటు అటువైపు ముత్తగూడెం, ఖాజీపురం చెక్‌పోస్టుల వద్ద నిఘాను కట్టుదిట్టం చేసినట్లు వివరించారు. ఎన్‌టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా మాట్లాడుతూ డబ్బు, మద్యం వంటి వాటి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిలువరించేందుకు ఖమ్మం జిల్లా అధికారుల సహాయ సహకారాలతో సరిహద్దు గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. పోలీస్, సెబ్, రెవెన్యూ, ఎక్సైజ్, అటవీ, బ్యాంకింగ్ తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల మధ్య సమన్వయానికి ప్రత్యేక సమాచార మార్పిడి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ గతేడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్‌టీఆర్ జిల్లా నుంచి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం, సమాచార మార్పిడి, డ్రై డే, ఎన్‌ఫోర్స్‌మెంటు తదితరాల్లో మంచి సహకారం లభించిందన్నారు. ఖమ్మం సీపీ సునీల్ దత్ మాట్లాడుతూ ధన బలం, కండ బలం రహిత శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని.. సరిహద్దు వెంబడి నిఘా విషయంలో రెండు జిల్లాల మధ్య పటిష్ట సమన్వయం ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ జిల్లాకు సహాయ సహకారాలు అందిస్తున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, సీపీ సునీల్ దత్‌లను ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, సీపీ కాంతిరాణా టాటాలు సత్కరించారు. సమావేశంలో తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, నందిగామ ఆర్‌డీవో ఎ.రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్‌వో జి.వెంకటేశ్వర్లు, ఖమ్మం అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు, ఎన్‌టీఆర్ జిల్లా పోలీస్ నోడల్ అధికారి ఎం.కృష్ణమూర్తినాయుడు, ఎన్నికల వ్యయం నోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, రెండు జిల్లాల పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, ఎన్నికల వ్యయం, అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యంతోనే విద్యపై శ్రద్ధ

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే విద్యపై చూపగలరని, రక్తహీనత నివారణకు అందించే ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు పిల్లలకు క్రమం తప్పకు ఉపయోగించేలా తల్లి తండ్రులు శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. స్థానిక పటమటలోని కోనేరు బసవపున్నయ్య జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన విద్యార్థులకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపైనా ప్రత్యేక దృష్టి పెట్టటం జరుగుతుందన్నారు. బాలికలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి అనీమియా శాతాన్ని సమోదు చేసి రక్తహీనతను నివారించేందుకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 947 కేంద్రాల ద్వారా 5,23,188 పింక్ కలర్ చిన్న మాత్రలు, 9,24,973 బ్లూ కలర్ పెద్ద మాత్రలు పంపిణీ చేస్తున్నామని, మధ్యాహ్న భోజనం అనంతరం ఐరన్ మాత్రలు తీసుకునేలా ఉపాధ్యాయులు నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు ప్రకటించే నేపథ్యంలో మాత్రల వాడకం నిరంతరం కొనసాగాలే 6 వారాలుకు సరిపడ ఐరన్ మాత్రలు విద్యార్థులు తల్లితండ్రులకు అందజేసి వాటిని వినియోగించేలా చూడాలన్నారు. కిషోర బాలికలకు అసవరమైన సంపూర్ణ పౌష్టికామారాన్ని అందించటం ద్వారా భవిష్యత్‌లో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మింపచేయాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు, విద్యాశాఖ ఏడీ కుమార్; వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.ఎం.సుహాసిని, డా.మాధవి, స్కూల్ హెచ్ఎం ప్రేమ్‌సాగర్, డా.నవీన్, డా.నిహారిక, డా.ఉస్మాన్ పాల్గొన్నారు.

అందని ద్రాక్షగా మారిన ఇంజనీరింగ్ విద్య

- ఏపీసీసీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిందని ఏపీసీసీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ అన్నారు. గాంధీనగర్‌లోని తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోనాయన శివాజీ మాట్లాడుతూ ఏపీలో ఇంజనీరింగ్ విద్య కేవలం వ్యాపారంగా మారిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు సైతం వ్యాపరపరంగా ఆలోచిస్తున్నాయే గానీ సామాజిక బాధ్యతగా భావించడంలేదన్నారు. ఫీజులు కొండంత నేర్చుకునే విద్య గోరంత అన్న చందంగా పరిస్థితి మారిందన్నారు. తమ పిల్లలకు ఏదో ఒక ఐటీ కంపెనీలో ఉద్యోగం రావాలంటే మంచి కళాశాలలో చదివించాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు వడ్డీలకు అప్పులు తెచ్చి మరీ ఫీజులు కడుతున్నారని, అయినా వారి కల నెరవేరని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఈఏపీసెట్ కౌన్సెలింగ్ ద్వారా సీట్లు భర్తీ చేసే సుమారు 200 కళాశాలల్లో కనీస వసతులు, విద్యా ప్రమాణాలున్న కళాశాలల్ని వేళ్ల మీద లెక్కించ వచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే విశ్వవిద్యాలయాల్లో కూడా వసతులు, విద్యా ప్రమాణాలు దారుణమే. మారుతున్న టెక్నాలజీ దగ్గట్లుగా విద్యార్థులకు బోధన లేదు. అందుకనుగుణంగా వసతులు లేవన్నారు. ఏటా లక్షల మంది ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసి ఉద్యోగాలు రాక రోడ్డున పడుతున్నారని చెప్పారు. మరోవైపు మెరిట్ విద్యార్థులకు ముందుగానే ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రైవేటు విశ్వవిద్యాలయాలు గాలం వేస్తున్నాయన్నారు. ఇంజనీరింగ్ ఎంట్రన్స్ పరీక్షలు సైతం రాష్ట్ర ప్రభుత్వం చాలా ఆలస్యంగా (మే చివరి వారం)లో నిర్వహిస్తోందన్నారు. ఫలితాలు వచ్చి కౌన్సెలింగ్ పూర్తి చేసి తరగతులు మొదలు పెట్టే సరికి డిసెంబరు వస్తుందన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పేరుతో తమకు అనుకూలంగా ఉండే కళాశాల యాజమాన్యాలకు రూ.వేల కోట్లు దోచి పెట్టే ప్రభుత్వం... ప్రతిభ గల సామాన్య, మధ్యతరగతి విద్యార్థుల కోసం సరైన మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలతో ప్రభుత్వ అధ్వర్యంలోనే పని చేసేవిధంగా ఇంజనీరింగ్ కళాశాలల్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎప్పుడూ మెడికల్ కళాశాలల గురించి మాట్లాడే ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాలల్లో మౌలికవసతుల కల్పన, నాణ్యమైన బోధనపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

అలరిస్తున్న సంగీత విభావరి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీకళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ప్రెస్ క్లబ్ లో జరిగిన సినీ సంగీత విభావరి ఆహూతులలో దేశభక్తిని పెంపొందిస్తూ, కలిగిస్తూ, రగిలిస్తూ జరిగింది. గాయనీ గాయకులుగా శ్రీ దుర్గా నాగమణి, మల్లీశ్వరి, మద్దెల శ్యాంప్రసాద్, డేవిడ్ రాజు, ప్రిన్స్, సుదర్శనరాజ్, కోట వెంకటేశ్వర రెడ్డి తదితరులు భారతమాతకు జేజేలు, నా జన్మభూమి ఎంతో అందమైన దేశం, జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీగరీయసి, గాంధీ పుట్టిన దేశం రఘు రాముడు ఏలిన రాజ్యం, పాడవోయి భారతీయుడా, ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని, వందేమాతరం వంటి ఇత్యాది దేశభక్తి పాటలను శ్రోతలలో దేశభక్తిని ప్రబలం చేస్తూ పాడు వినిపించారు. పర్యవేక్షణ చింతకాయల చిట్టిబాబు చేశారు. 100 ఏళ్ల స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో జరిగిన కార్యక్రమంలో ఊరూరా జన విజ్ఞానం పేరిట జరిగిన మేథోమదన సమావేశంలో సభా ప్రారంభకులుగా గోళ్ళ నారాయణ రావు, సభాధ్యక్షులుగా కోట వెంకటేశ్వరరెడ్డి, చింతకాయల చిట్టిబాబు కన్వీనర్ గా వ్యవహరించారు. సంబంధిత చర్చాపత్రం ఆవిష్కరించారు. సమావేశంలో శింగంశెట్టి చంద్రశేఖర్, బి వి వీరభద్రరావు, జ్ఞాన కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న శ్రీరామ్ తాతయ్య

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలం లోని యంగనాయకుని పాలెంగ్రామంలో పున:ప్రతిష్ట జరుపుకుంటున్న ముత్యాలమ్మ తల్లిని టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య గురువారం దర్శించు కొన్ని ప్రత్యేక పూజలు జరిపారు. తిరుపతమ్మ ఆలయ మాజీ చైర్మన్ కర్ల. వెంకటనారాయణ. నరసింహారావు.ముళ్లగిరి. నరసయ్య. గుడుపూడి. జంగం. బండి. పూర్ణచంద్రరావులు పాల్గొన్నారు.

5జీ కిల్లర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ: రియల్ మీ 12×5జీ ఇండియా మొదటి 45 వాట్ల సూపర్ వీఓఓసీ ఛార్జర్ తో 5000 ఎంఏహెచ్ బ్యాటరీ తో ఉన్న పెద్ద విభాగం. ఇది మీడియా టెక్ డిమెన్సిటీ 6100 + 5జీ చిప్ సెట్, విభాగంలో మొదటి వేపర్ ఛాంబర్ కూలింగ్ సిస్టమ్ ను కలిగి ఉంది. ఇది ఎయిర్ గెస్చర్ ఫీచర్ ను ఈ విభాగంలో పరిచయం చేస్తుంది. ఇది ఈ విభాగంలో 120హెర్ట్స్‌ల అత్యధిక రిఫ్రెష్ రెట్ ను మరియు విభాగంలో మెరుగైన డిస్ప్లే ను అందిస్తుంది. రియల్‌మీ 12×5జీ (8జీబీ+128జీబీ) కొనుగోలు ధరలో కొనాలి అనుకునేవారు అమ్మకం జరిగే సమయంలో 1000 రూపాయల క్యాష్ బ్యాక్ కి అన్నీ ముఖ్య స్టోర్స్ లో పొందవచ్చు.

CHANGE OF NAME

I, **VENU GOPAL SRINIVASA VENKATA NAGA THUMMALAPENTA** (Old Name), **S/o. GURAVAIAH,** Resident of D.No: 23-25-1, Sannidhanamvari Street, S.N.Puram, Vijayawada (Urban), Krishna Dist, A.P-520011, have Changed my name as **TUMMALAPENTA VENU GOPAL** (New Name), **S/o. GURAVAIAH,** Resident of D.No: 23-25-1, Sannidhanamvari Street, Satyanarayanapuram, Vijayawada (Urban), NTR Dist, A.P-520011, Hereafter my name Known as **TUMMALAPENTA VENU GOPAL** (New Name), **S/o. GURAVAIAH.**

NOTICE

Delivery Mode: Registered
SECTION XII-A

IN THE SUPREME COURT OF INDIA CIVIL APPELLATE JURISDICTION
SPECIAL LEAVE PETITION (CIVIL) No. 25938 OF 2023
WITH PRAYER FOR INTERIM RELIEF
WITH

DOGIPARTHI VENKATA SATISH AND ANOTHER ....Petitioner(s)
VERSUS
PILLA DURGA PRASAD AND OTHERS. ...Respondent(s)

To,
1)M/s. ASSOCIATED AUTO SERVICES (P) LTD., THROUGH ITS DIRECTOR C/O. R.M. MOTORS, OPP. GATEWAY, HOTEL, M.G. ROAD, LABBIPET, VIJAYAWADA, ANDHRA PRADESH.
PID: 76243/2024 FOR R[3] IN SLP(C) NO.25938/2023 (SEC XII-A)
2)KORRAPATI ANKINEEDU PRASAD, DIRECTOR, M/S. ASSOCIATED AUTO SERVICES(P) LTD., SHNHADRI STREET, LBBIPET, VIJAYAWADA, ANDHRA PRADESH.
PID: 76244/2024 FOR R[4] IN SLP(C) NO.25938/2023 (SEC XII-A)

WHEREAS the Petition for Special Leave to Appeal with prayer for interim relief above mentioned filed in the Registry by Ms. TATINI BASU, Advocate on behalf of the Petitioner(s) above named was listed for hearing before this Court on 28th November, 2023, when the Court was pleased to pass the following order:-"Issue notice, returnable in four weeks. In addition, dasti service is permitted."AND WHEREAS, the matter above-mentioned was listed beforeLd. Registrar's Court on 19th March, 2024, When the following order was passed:-"Respondent No.1 is granted four weeks' time, as last opportunity, for filing counter affidavit.Respondent No.2 is granted four weeks' time for filing counter affidavit.Ld. Counsel for the petitioner has filed an Application for substituted service in respect of respondent Nos.3 and 4. Application stands allowed. Four weeks' time is granted for filing proof of publication.

List again on 14.5.2024.

"NOW, THEREFORE, TAKE NOTICE that the above petition with prayer for interim relief will be posted for hearing before this Court in due course and you may enter appearance before this Court either in person or through an advocate on record of this Court duly appointed by you in that behalf within 30 days from the date of service of notice. You may thereafter show cause to the Court on the day that may subsequently be specified as to why Special Leave Petition and interim relief as prayed be not granted and the resultant appeal be not allowed.

Take Further Notice that the prayer for interim relief after notice will also be listed before the Court in due course.

You may file your affidavit in opposition to the petition as provided under Rule 14(1) of Order XXI, S.C.R.2013 within 30 days from the date of receipt of notice or not later than 2 weeks before the date appointed for hearing, whichever be earlier, but shall do so only by setting out the grounds in opposition to the questions of law or grounds set out in the SLPs and may produce such pleadings ngs and documents filed before the Court/ Tribunal against whose order the SLP is filed and shall also set out the grounds for not granting interim order or for vacating interim order if already granted.

TAKE FURTHER NOTICE that if you fail to enter appearance as aforesaid, no further notice shall be given to you even after the grant of special leave for hearing of the resultant appeal and the matter above mentioned shall be disposed of in your absence.Dated:02nd April, 2024

ASSISTANT REGISTRAR

Copy to :-1 Ms. Tatini Basu (adv.) h.no. 251, Second Floor, Sector 15a, Noida 201301, Uttar Pradesh New Delhi, Delhi.
2 M/s. Lawyer S Knit & Co (adv.) 20, Old Lawyers Chambers, Supreme Court Of India, New Delhi-110001 New Delhi, Delhi.
3 Praseena Elizabeth Joseph (adv.) 18 Central Lane, Bengali Market, New Delhi - 110001 New Delhi, Delhi .

ASSISTANT REGISTRAR

Important Notice LEGAL AID

(1) Legal Services of an advocate is provided by the Supreme Court Legal Services Committee and the Supreme Court Middle Income Group Legal Aid Society to eligible litigants. For further information, please contact the Secretary, Supreme Court Legal Services Committee or the Member Secretary, Supreme Court Middle Income Group Legal Aid Society, 107-108, Lawyers' Chambers, R.K. Jain Block - Near Post Office, Supreme Court Compound, Tilak Marg, New Delhi-110001 (Tel Nos. 011-23116353,23116354 (Additional Building Complex) and 011-23381257 (Front Office))

MEDIATION

(2) The facility of amicable settlement of disputes by trained mediators in cases pending in the Supreme Court is now available in the Supreme Court.

For further information, please contact the Coordinator, Supreme Court Mediation Centre, 109, Lawyers' Chambers, R.K. Jain Block - Near Post Office, Supreme Court Compound, Tilak Marg, New Delhi-110001 (Tel No. 011-23071432)

గుడ్లవల్లేరు ఉచిత పాలీసెట్ కోచింగ్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: పదవ తరగతి పరీక్షలు పూర్తిచేసుకున్న విద్యార్థులు డిప్లొమా విద్యను అభ్యసించాలంటే %బాదీజుం% బోర్డ్ వారు నిర్వహించే పాలీసెట్ 2024 పరీక్ష వ్రాయాల్సివుంటుందని, పరీక్ష వ్రాయుటకు ముందుగా విద్యార్థులందరూ కూడా ఆన్ లైన్ లో పాలీసెట్-2024 కు అప్లై చేయాల్సి ఉందని, అప్లై చేయుటకు చివరి గడువు నేటితో అనగా ది. 05-04-2024న ముగుస్తుందని గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎస్.రాజశేఖర్ తెలియజేసారు. పాలీసెట్ పరీక్ష రాసి, ఉత్తీర్ణలైన విద్యార్థులు మాత్రమే మీరు కోరుకున్న పాలిటెక్నిక్ లలో అర్హతను బట్టి ఉచిత విద్యను అభ్యసించగలరని, పాలీసెట్ పరీక్ష రాసి ఉత్తీర్ణులవ్వని విద్యార్థులు డిప్లొమా ఉచిత విద్యను అభ్యసించలేరని అట్టి విద్యార్థులు సంవత్సరానికి రూ. 25,000 రూపాయల చొప్పున మూడు సంవత్సరాలకు గాను రూ.75,000 రూపాయల ఫీజును చెల్లించి చదువుకోవాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ ఎస్.రాజశేఖర్ తెలియజేసారు. అదేవిధంగా గుడ్లవల్లేరు పరిసర ప్రాంతాలలోని విద్యార్థులకు ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ పాలిటెక్నిక్ నందు సుమారు 800 విద్యార్థులకు ఉచిత పాలీసెట్ కోచింగ్ ను అందిస్తున్నామని కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులందరూ కూడా ఈ సదవకాశాన్ని సద్వినియోగపరచుకొని మంచి ర్యాంకులు సాధించాలని, అలాగే విద్యార్థులు మూడు సంవత్సరాల డిప్లొమా అయిన తరువాత వారి ప్రతిభను బట్టి మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి వెళ్లొచ్చని ఆయన తెలియజేసారు. మరిన్ని వివరాలకు 7997508931 నంబర్ లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ పాలిసెట్ కో ఆర్డినేటర్ కొడాలి శరత్ బాబుని సంప్రదించగలరని తెలిపారు.

జనసేన తీర్థం పుచ్చుకున్న వరుదు రామకృష్ణ

విశాలాంధ్ర-పెడన : పట్టణంలోని జయలక్ష్మి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ చైర్మన్ వరుదు రామకృష్ణ జనసేన పార్టీలో చేరారు. విజయవాడలోని బందరు పార్లమెంటు సభ్యుడు జనసేన ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి కార్యాలయంలో ఈరోజు పార్టీలో చేరారు. బాలసౌరి పార్టీ కండువాను రామకృష్ణ మెడలో వేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని జనసేన ఏకైక కౌన్సిలర్ మట్టా పావని కూనపరెడ్డి రంగయ్య నాయుడు దాసరి సూర్యనారాయణ కేడీసీసీ బ్యాంక్ జిల్లా డైరెక్టర్ తలుపుల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు

హరిత విప్లవానికి ఆద్యుడు జగ్జీవన్ రామ్

- జ్ఞానమణి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: దేశంలో హరిత విప్లవానికి నాంది పలికిన వ్యక్తి, పాలనాదక్షుడు బాబు జగ్జివన్ రామ్ అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి. జ్ఞానమణి అన్నారు. గురువారం బాబూ జగ్జివన్ రామ్ 117 వ జయంతి సందర్భముగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ దాదాపు ఐదు దశాబ్దాల పాటు దేశ పాలన రంగంలో జగ్జివన్ రామ్ కీలక పోషించారు అని, కాంగ్రెస్, జనతా ప్రభుత్వాలలో కీలకమైన శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవశాలి జగ్జివన్ రామ్ అన్నారు. రెక్టర్ ఆచార్య డి సర్యచంద్రరావు మాట్లాడుతూ 117సంవత్సరాల తర్వాత కూడా ఆయన జయంతి వేడుకలు జరుపుకోవడం ఆయన ఘనతను తెలియచేస్తోంది అని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు మాట్లాడుతూ బాబూ జగ్జివన్ రామ్ దేశానికి అందించిన సేవలు అలతమన్నారు. ఎస్సీ, ఎస్టీ విభాగం సమన్వయకర్త డా శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఫార్మసీ కళాశాల హెచ్ఓడి ఆచార్య మారుతి, విభగాదిపతులు, సహాయ ఆచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చూపిన కమిషనర్!

విశాలాంధ్ర- మచిలీపట్నంటౌన్: ప్రజలకు మంచి చేయాలంటే విజ్ఞాపన పత్రం అవసరం లేదని మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు నిరూపించారు. గురువారం 30 వ డివిజన్లోని కాలేఖాన్ పేట మురుగు కాలువసెంటర్ వద్ద మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే కృష్ణా యూనివర్సిటీ ఏర్పాటు చేసిన నాటి నుండి చల్లపల్లి, నాగాయలంక, అవనిగడ్డ, కోడూరు ప్రాంతాల నుండి యూనివర్సిటీకి వచ్చే విద్యార్థిని, విద్యార్థులు కాలేఖాన్ పేటసెంటర్లోబస్సు దిగి యూనివర్సిటీ బస్సు వచ్చేవరకు నిరీక్షించే సమయంలో చుట్టుప్రక్కల టాయిలెట్స్ లేకపోవడంతో యూనివర్సిటీ కి వెళ్లే వరకు టాయిలెట్ కి వెళ్లకుండా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఆనాటి నుండి అధికారులుకానీ, రాజకీయనాయకులుగానీ, ఎటువంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయించలేదు. ఇటీవల మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా వచ్చిన బాపిరాజు నేడు మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేయించడం గొప్ప విషయం అని విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయమై కమిషనర్ ను సంప్రదించగా డివిజన్ పర్యటనల్లో విద్యార్థిని విద్యార్థుల సమస్య తన దృష్టికి వచ్చిందని అందువల్ల ఈ మొబైల్ టాయిలెట్ అందుబాటులో పెట్టామని, విద్యార్థినీ, విద్యార్థులే కాకుండా, పబ్లిక్ ఎవరైనా వాటిని ఉపయోగించుకోవచ్చని అన్నారు. తన దృష్టికి వచ్చిన వెంటనే సమస్యకు పరిష్కార మార్గం చూపిన కమీషనర్ కు విద్యార్థినీ విద్యార్థులతో పాటు స్థానికులు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానం చేయండి- ప్రాణ దాతలు కండి

విశాలాంధ్ర- మచిలీపట్నం టౌన్: గురువారం ఐక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణా యూనివర్సిటీలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు అని ఐక్యం ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఆకూరి శ్వేత విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ ప్రపంచంలో మానవమేధస్సు తో కృత్రిమంగాతయారు చెయ్యలేని వాటిలోరక్తంఒకటిఅని, ప్రమాదానికి గురి అయిన వ్యక్తులకు సరైన సమయంలో రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు,సరైన సమయంలో అవగాహన కలిగి ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేస్తే ప్రమాదం బారిన పడిన వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చు అని అన్నారు. కృష్ణా యూనివర్సిటీలో నిర్వహించే రక్తదాన శిబిరానికి రక్తదానం చెయ్యడానికి యువత పెద్ద ఎత్తున ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శరీరం ఫిట్నెస్ గా ఉండటమే కాక క్యాన్సర్ ప్రమాదం ను తగ్గిస్తుంది అని అన్నారు. రక్తదానం చేయడం వల్ల పురుషులు ఎక్కువ ప్రయోజనాలను పొందుతారు అని ఆమె అన్నారు. అవసరంలో ఉన్న వారికి సహాయం చేయటం సమాజంలో తోటి వారితో ఆనందాన్ని పంచుకోవడం రక్తదానంతో సాఫల్య భావం మెరుగుపడుతుందని తెలిపారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి భవిష్యత్తులో రక్తం అవసరత ఉన్న వారు మచిలీపట్నంలో ఐక్యం ఫౌండేషన్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్య ఫౌండేషన్ వాలంటీర్ నిలపాల ఫణి,కుమ్మరిసీత,సంజయ్, ఫణి రొహిత్, ఆకురి లక్ష్మీదేవి,సుజాత,రూప తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమష్టి కృషితో ఎన్నికలు నిర్వహించాలి

- రాష్ట్ర వ్యయ పరిశీలకులు నీనానిఘం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: ఎన్నికలు ప్రశాంతంగా నిష్పక్షపాతంగా స్వేచ్ఛగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా సమన్వయంగా కృషి చేయాలని రాష్ట్ర వ్యయ పరిశీలకులు నీనానిఘం అన్నారు. సాధారణ ఎన్నికలు 2024 సంబంధించి ఎన్నికల సంఘం రాష్ట్ర వ్యయ ప్రత్యేక పరిశీలకులుగా గురువారం రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఎన్నికల సంబంధిత అధికారులతో కలెక్టరేట్లో స్పందన మీటింగ్ హాల్లో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తో కలసి పాల్గొన్నారు.జిల్లాలో మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గంతో పాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాలు మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ, పామర్రు, పెనమలూరు, గన్నవరం, గుడివాడ ఉన్నాయని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి 16 అంశాలకు నోడల్ అధికారులను నియమించినట్లు ఇంచార్జ్ కలెక్టర్ రాష్ట్ర వ్యయ పరిశీలకులకు వివరించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు, ఎలక్షన్స్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం క్రింద ఏర్పాటుచేసిన ఆయా బృందాలు ఇప్పటివరకు సీజ్ చేసిన డబ్బు, మద్యం, వస్తు వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంచార్జ్ కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యయ పరిశీలకులు నీనానిగం మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పార్లమెంటు నియోజకవర్గానికి 95 లక్షలు, అసెంబ్లీ నియోజకవర్గానికి 40 లక్షలు వ్యయ పరిమితి విధించిందన్నారు. ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి చేస్తున్న వ్యయం నిబంధనలకు లోబడి ఉండాలని అన్నారు. ఆయా పార్టీలు అభ్యర్థులు ఎన్నికల్లో చేస్తున్న వ్యయం ఎప్పటికప్పుడు ఆయా బృందాల ద్వారా గుర్తించి వారి ఖాతాల్లో నమోదు చేయవలసి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించి అనధికారికంగా చేస్తున్న వ్యయం ఉదాహరణకు డబ్బు, మద్యం, వస్తు పంపిణీ పై గట్టి నిఘా ఉంచాలన్నారు. న్యాయ సమ్మతం లేని ఖర్చులపై దృష్టి సారించాలన్నారు. చెల్లింపు వార్తలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ జిల్లా సరిహద్దు చెక్పోస్టులు, అంతరాష్ట్ర సరిహద్దులలో నిఘా ఉంచి ఎన్నికల్లో అక్రమ మద్యం, డబ్బు, ప్రలోభాల రవాణా అరికట్టే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.మచిలీపట్నం గుడివాడ రిటర్నింగ్ అధికారులు, ఆర్డీవో లు వారి నియోజకవర్గాల్లో ఎన్నికల ఏర్పాట్లు ఈ సమావేశంలో వివరించారు .అనంతరం రాష్ట్ర వ్యయ పరిశీలకులు జిల్లా కలెక్టర్ ఇన్చార్జ్ జిల్లా ఎస్పీ లతో కలిసి డిఇఓ కార్యాలయ మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన ఎన్నికల ఫిర్యాదుల పరిష్కార విభాగం పరిశీలించారు.ఇటీవల సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, ఏ ఎస్ పి జి వెంకటేశ్వరరావు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, వివిధ ఎన్నికల అంశాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

వలంటీర్ల సామూహిక రాజీనామాలు

విశాలాంధ్ర- పెడన : పట్టణం, 3 వ సచివాలయ పరిధిలోని 15 మంది వాలంటీర్లు గురువారం ఉదయం రాజీనామా చేసినట్లు అడ్మిన్ భాను తెలిపారు. పట్టణంలోని 7, 8 వార్డులలోని 15 మంది వాలంటీర్లు, మండల పరిధిలోని గ్రామ సచివాలయ వాలంటీర్లు 31 మంది సామూహికంగా రాజీనామాలు చేశారు. రాజకీయ పార్టీలు, కుల మతాలకతీతంగా ప్రజా సేవ చేస్తున్న తమపై టిడిపి నాయకుల ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం ఆంక్షలు విధించడం బాధించిందని వాలంటీర్లు తెలిపారు. ప్రతినెల ఒకటో తేదీన పెన్షన్లు అందించే తమకు విధుల నుంచి పక్కన పెట్టడం, సెల్ఫోన్లో, డివైస్లు స్వాధీనం చేసుకోవడం తెలుగుదేశం పార్టీ నాయకుల ఫిర్యాదుతోనే జరిగిందని పేర్కొన్నారు. ప్రజా సేవ చేసే అవకాశం లేని ఈ వాలంటీర్ జాబులు తమకు అవసరం లేదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాలంటీర్లు తెలిపారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

విశాలాంధ్ర-వీరులపాడు: ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎవరు ప్రవర్తించకూడదని, అందుకు ఉపక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని నందిగామ రూరల్ సిఐ చంద్రశేఖర్ ప్రజలకు అవగాహన కల్పించారు.వీరులపాడు మండలం జమ్మవరం-బోడవాడ గ్రామాలలో వీరులపాడు మండల పోలిస్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా సదస్సుని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సదస్సు లో రూరల్ సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని అనుసరించి నడుచుకోవాలని, అతిక్రమించిన వారిని బైండోవర్ చెయ్యటానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు.ఒకసారి ఎలక్షన్ సమయంలో కేసు కడితే జీవితాంతం ఇబ్బంది పడతారని హెచ్చరించారు.అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఓటర్లు నడుచు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సై మహా లక్ష్మడు, సిబ్బంది,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీల అభివృద్ధి సాధ్యం: బొడ్డు

విశాలాంధ్ర-పెడన :రాష్ట్రంలో బీసీల అభివృద్ధి అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాల రావు అన్నారు.గురువారం పెడన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పెడన పట్టణ(క్లస్టర్) జయహో బీసీ సదస్సుకు యక్కల శ్యామలయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వేణుగోపాలరావు మాట్లాడుతూవైసీపీ ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రశ్నించిన నాయకులపై కేసులు పెడుతూ భౌతిక దాడులకు దిగుతూ బీసీలను అణగదొక్కారని వేణుగోపాలరావు దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టగానే బీసీల జనాభా ప్రాతిపదికన అన్ని కార్పొరేషన్లకు నిధులు మంజూరు చేసి విరివిగా స్వయం ఉపాధి రుణాలు అందజేస్తామని అన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేసిన చేనేత సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని అన్నారు.అంతే కాకుండా అప్కో ప్రక్షాళన చేసి పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందని అన్నారు.అంతేగాక కలంకారీ పరిశ్రమను ప్రోత్సహిస్తా మని,అన్ని చేతి వృత్తులవారిని ఆదరించే బాధ్యత చంద్రబాబు నాయుడు గారు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చంద్రన్న బీమా పెళ్లి కానుకను లక్ష రూపాయలకు పెంచి బీసీలకు ఆర్థిక భరోసాను అందించడంతో పాటు 50 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీకి వృద్ధాప్య పెన్షన్ అందజేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని అన్నారు.వైసీపీ ప్రభుత్వం ఆదరణ పథకాన్ని అటకెక్కించి బీసీల జీవనోపాధిని దెబ్బ తీశారు.ఈ సదస్సులో నియోజకవర్గ బీసీ అధ్యక్షుడు పరసా సూర్యనారాయణ,మాజీ కౌన్సిలర్లు బెజవాడ నాగరాజు, బూసం ఆనందరావు,మామిడి లక్ష్మీనారాయణ గుప్తా, కమ్మగంటి వెంకటేశ్వరావు, పరసా జితేంద్ర, వెలికట్ల ప్రసాద్ ఖుర్షీద్ బేగం, బొడ్డు దీక్షనందుడు,ఎండీ హమిదుల్ల(గుజ్రాల్) వంకా ప్రసాద్ పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన సీఎం జగన్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

విశాలాంధ్ర -పమిడిముక్కల: రాష్ట్రంలో పేదరిక నిర్మూల శాశ్వతంగా నిర్మూలించాలనే లక్ష్యం తో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సాగుతోందని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు.బుధవారం రాత్రి వీరంకిలాకు లో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర రావు తో కలిసి కైలే కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ ప్రజలకు ఏ పథకాలు అవసరమో గత ఎన్నికల్లో ప్రకటించిన విధంగా ముఖ్యమంత్రి నెరవేర్చారని అన్నారు.ఈ రోజు ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు పెన్షన్లు రభస.మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ నా స్వగ్రామం అవనిగడ్డని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజలకు ఇంటి వద్దకే చేరే విధంగా పాలన ఏ ముఖ్యమంత్రి చేయలేదని దానిని ఆదర్శం గా తీసుకుని ఎన్నికల లో పోటీ చేస్తున్నాని ప్రజలు పార్లమెంటు, ఎమ్మెల్యే లు గా పోటీ చేస్తున్న నేను,కైలే అనిల్ కుమార్ కి "ఫాన్" గుర్తు పై ఓటు వేసి అత్యధిక మేజారిటీ తో గెలిపించాలని కోరారు. హనుమంతపురానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు రాజులపాటి పోతురాజు గౌడ్ సింహాద్రి, ఎమ్మెల్యే కైలే సమక్షంలో వైసిపి లో చేరారు.ఈ కార్యక్రమంలో యంపిపి కాసాని వేద సుప్రజ వైస్ యంపిపి కొడమంచిలి మహేష్ గంజాల సీతారామయ్య కంభపు రాంబాబు శౌంరి వెంకటేశ్వరరావు వై.గణేష్ బాబు కంభపు రాంబాబు యేనుగ మస్తాన్ రావు మర్రి దుర్గారావు పలువురు యంపిటిసి లు, సర్పంచ్ లు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రానికి రాజధాని ఏది..?

విశాలాంధ్ర- కంచికచర్ల:టిడిపి జనసేన బిజెపి బలపరిచిన నందిగామ నియోజకవర్గ అభ్యర్థిని తంగిరాల సౌమ్య విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేసినేని శివనాద్ లను అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరుతూ స్థానిక తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కంచికచర్ల పట్టణం నందుగల జుజ్జురు రోడ్డు,అరుంధతి కాలనీ, అంబేద్కర్ కాలనీ నందు టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా జనసేన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న అన్ని రంగాలను నిర్వీర్యంచేసిన ఘనత ఈ ముఖ్యమంత్రిగా దక్కిందని వారు అన్నారు.ఈ వైసీపీ ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే రాజధానితో పాటు మీ పిల్లలు బంగారు భవిష్యత్తు కావాలన్నా నిరుద్యోగు లకు ఉపాధి అవకాశాలు కావాలన్నా టిడిపిని గెలిపిద్దాం అని తెదేపా జనసేన నాయకులు ప్రజలను కోరారు. అనంతరం టిడిపి జాతీయ నాయకులు నారా చంద్ర బాబు నాయుడు రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టినటువంటి సూపర్ సిక్స్ ప్యాక్ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గుత్తా రత్నం,గుర్రం రామకృష్ణ, తాడపనేని లక్ష్మణరావు,వేమ వెంకట్రావు,గుత్తా ఓంకార్, జనసేన నాయకులు నాయని సతీష్, తోట ఓంకార్, కేబుల్ ప్రసాద్, శేషం కనక రత్నం, బర్రె శంకరారవు, బర్రె వాసు,మేడిది శ్రీను, నగరికంటి ఏసోబు,తోట మల్లి, నాగవరపు స్వామి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

బాలశౌరి ర్యాలీని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్: పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి మచిలీపట్నంలో నియోజకవర్గ పరిధిలో ర్యాలీని పురస్కరించుకొనివారి తనయుడు వల్లభనేని అనుదీప్ మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయా నుండి మాట్లాడుతూ మచిలీపట్నం జనసేన పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి గారి పర్యటనకు మిత్రులు కార్యకర్తలు పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాల ని.కోరుతూ కార్యక్రమ వివరాలను తెలిపారు. (జనసేన,టిడిపి,బిజెపి) ఉమ్మడి అభ్యర్థులైన మచిలీపట్నం పార్లమెంట్ జనసేన పార్టీ అభ్యర్థివల్లభనేని బాలశౌరి మచిలీపట్నం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కొల్లు రవీంద్ర జిల్లా టిడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావమచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ బిజెపి పార్టీ మచిలీపట్నం ఇన్చార్జ్ సోడిశెట్టి బాలాజీ నేటి సాయంత్రం అనగాశుక్రవారం 4.గంలకుమూడు స్తంభాల సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి లికోనేరుసెంటర్‌లి, లిరేవతి సెంటర్‌లి, లిలక్ష్మీ టాకీస్ అంబేద్కర్ సర్కిల్‌లి, లిజిల్లా పరిషత్ సెంటర్‌లి, లిచిలకలపూడి సెంటర్, పరాస్ పేట సెంటర్ లినాయర్ బడ్డిసెంటర్‌లి, లిరామానాయుడుపేట సెంటర్, జవ్వారుపేటసెంటర్, చింత చెట్టు సెంటర్ లినాగబోతరావుసెంటర్‌లి మీదుగా మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ బృందావన్ థియేటర్ పక్కన ఉన్న టిడిపి కార్యాలయానికి చేరుకుని అనంతరం పరిచయ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు జనసేన, టిడిపి, బిజెపి, నాయకులు కార్యకర్తలు మహిళా విభాగం, ఎన్డీఏ కూటమి వివిధ విభాగాల ప్రతినిధులు పెద్ద ఎత్తున ఈ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొంటారని అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తగు ప్రచారం కల్పించవలసిందిగా వల్లభనేని అనుదీప్ కోరారుఈ కార్యక్రమంలో బండి విజయ్,గడ్డంరాజు, పినిశెట్టి వేణు, మహమ్మద్ సమీర్, కర్రీ మహేష్, కూనపురెడ్డి ప్రసాద్, గంపలకృష్ణ,తోటభాస్కర్, పృధ్వి, నాగరాజు, ఆంజనేయులు, శాయనశివ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

రైతులను అవమానించిన ఎమ్మెల్యే అవసరమా...

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ మండలం, పెద్దవరం గ్రామంలో ఎన్డీఏ కూటమి నేతలు కార్యకర్తలతో కలిసి బుధవారం నాడు ఎన్నికల ప్రచారంలో ఎన్డీఏ కూటమి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అరాచక పాలనలో ఏ రంగము అభివృద్ధి చెందలేదు.ముఖ్యంగా నందిగామ ను నియోజకవర్గంలో వసూల్ బ్రదర్స్ అరాచకాలు ఎక్కువయ్యాయి.గతంలో రమణ ఎత్తిపోతల పథకాలతో మన నియోజకవర్గాన్ని మన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారు. ఆ దిశగా ఆయన సోదరుడు ఉమా కూడా పనులు పరిగెత్తించారు.ఐదేళ్లలో ఆ స్కీముల పట్ల ఈ వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. కాలువలు ఎక్కడ ఉన్నాయో కూడా తెలియని అవగాహన లేని ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు. వేదాద్రి ఎత్తిపోతల పథకానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి దాని సమస్య పరిష్కరిస్తాను. అమరావతి రాజధాని వచ్చి ఉంటే మన ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందేది. అమరావతి వద్దు మూడు రాజధానులు ముద్దు అని ఈ ఎమ్మెల్యే పాదయాత్ర చేశాడంటే ఎంత హాస్యాస్పదంగా ఉందో అర్థమవుతుంది.రాజధానిపై ప్రశ్నించి నందుకు నల్లాని కిషోర్, నల్లాని నరసింహారావులపై దాడి చేయించారు పరిస్థితి చాలా దారుణంగా ఉంది.వైసిపి అధికారంలోకి వస్తే భూ హక్కు చట్టం తీసుకొచ్చి మన ఆస్తులు కూడా లాక్కుంటారు.ఈ రోజు శాఖమూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు వైయస్సార్ పార్టీని తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసినందుకు మనస్ఫూర్తిగా వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నాము.రాష్ట్రం బాగుంటేనే మన బిడ్డల భవిష్యత్తు బాగుంటుంది.ఎన్డీయే కూటమి అధికారం లోకి వస్తే మనందరి భవిష్యత్తు బాగుంటుంది. పవన్ కల్యాణ్ గారి లాంటి వ్యక్తి మనతో కలిసి రావడం చాలా సంతోషకరం.మోదీ గారి అండ మనకుంది.

పెడనలో వైస్సార్సీపీ ఎన్నికల ప్రచార సామాగ్రి లభ్యం...

విశాలాంధ్ర -పెడన : పట్టణంలోని గ్రంధాలయం సమీపంలో మల్లి అనే వ్యక్తికిచెందిన గృహములో వైస్సార్సీపీ పార్టీకి చెందిన ఎన్నికల ప్రచారసామాగ్రి 57 బ్యాగులు, 5అట్టపెట్టెలు సామాగ్రి మచిలీపట్నం రూరల్ సర్కిలిన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పెడన సబ్ ఇన్స్పెక్టర్ పోలీసు సిబ్బందితో సోదాలు నిర్వహించి తమ అధీనంలోకి తీసుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించారు.

ఘనంగా ఎస్ఆర్ జిఇసి 26వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు:మండల కేంద్రమైన గుడ్లవల్లేరు స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల 26 విద్యా వసంతాల వార్షికోత్సవ వేడుకల సందర్భంగా గురువారం లిటరరీ అండ్ కల్చరల్ విభాగ ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రొపెసర్ డా.సి.హెచ్.సురేష్ బాబు వార్షిక నివేదికను సమర్పించారు. ఆయన కళాశాల గురించి మాట్లాడుతూ శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల సాంకేతిక విద్యా నైపుణ్యంతో పాటు విద్యార్థులకు సాహితీ, సాంస్కృతిక, క్రీడా రంగాలలో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంటుందని తెలియజేశారు. లిటరరీ అండ్ కల్చరల్ వార్షిక నివేదికను డా.జె.ఏ.రంగ బాబు సమర్పిస్తూ కళాశాల విద్యా విజ్ఞానముతో పాటు సాంస్కృతీ సాహిత్యాలపై శిక్షణ మరియు అవగాహన కల్పించుటకై నేటి తరం విద్యార్థినీ విద్యార్థుల కొరకు కళాశాల ప్రాంగణంలో దసరా, సంక్రాంతి వేడుకలను నిర్వహించారని, ఈ వేడుకలలో భాగంగా వక్తృత్వ, వ్యాసరచన, కవితలు, పాటల పోటీలు, మైమ్, ఏకపాత్రాభినయం వంటి పలు కార్యక్రమాలను నిర్వహించారని రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలలో కూడా మన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేశారు. అనంతరం అష్టావధాన కార్యక్రమాన్ని కళాశాల నిర్వహించి తెలుగు భాష యొక్క విశిష్టతను నేటి తరం విద్యార్థినీ విద్యార్థులకు అందించడం విశేషం. ఈ 26 వసంతాల విద్యా వార్షికోత్సవ వేడుకల సందర్భంముగా విద్యార్థులకు మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి మైమ్, ఏకపాత్రాభినయం, మిమిక్రీ, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచినవారికి అతిధుల ఆద్వర్యములో ఘనంగా బహుమతులను అందించారు. క్రీడా వార్షిక నేవిదికను కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ మత్తి శివశంకర్ సమర్పించారు.గేమ్స్ అండ్ స్పోర్ట్స్, విశిష్ట బహుమతులు ఇండివిడ్యువల్ ఛాంపియన్ షిప్ ఉమన్ కె.అనిత 3వ సంవత్సర ఐ.ఓ.టి, ఇండివిడ్యువల్ ఛాంపియన్ షిప్ మెన్ కె.విజయ వర్మ 2 వ సంవత్సరం సివిల్, క్రికెట్ మ్యాన్ ఆఫ్ డి సిరీస్ డి.రాజు అరుణ్ ప్రకాశ్ 4వ సంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్ లకు దక్కయనీ జె.ఎన్.టి.యూ.కె. ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్స్ లో మెన్ అండ్ ఉమన్ కబాడి, వాలీబాల్, కో-కో, టేబుల్ టెన్నిస్, సాఫ్ట్ బాల్, నెట్ బాల్ విభాగాల్లో కళాశాల విద్యార్థిని విద్యార్థులు బహుమతులు సాధించారు.అథ్లేటిక్స్ మెన్ అండ్ ఉమెన్ విభాగాల్లో కాకినాడ జె.ఎన్.టి.యూ. ఇంటర్ కాలేజియట్ అథ్లేటిక్స్ ఛాంపియన్ షిప్ మరియు పవర్ లిఫ్టింగ్ అండ్ బెస్ట్ ఫిజిక్ ఛాంపియన్ షిప్ గోల్డ్ మెడల్ ని కూడా కళాశాల విద్యార్థిని విద్యార్థులు కైవసం చేసుకున్నారు.అలాగే ఓవరాల్ ఛాంపియన్ షిప్ గుడ్లవల్లేరు కళాశాల విద్యార్థిని విద్యార్థులు కైవసం చేసుకున్నారు. వీరికి కూడా కాలేజీ స్పోర్ట్స్ డే సందర్భంముగా బహుమతులు ప్రధానం చేశారు. బెస్ట్ ఔట్ గోయింగ్ స్పోర్ట్స్ ఉమన్ సుష్మ మాట్లాడుతూ, శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశించిన తర్వాత తన తోటి విద్యార్థి విద్యార్థులను చూసి క్రీడా స్ఫూర్తి కల్గిందని, వాలీబాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడలలో చక్కటి శిక్షణను తీసుకొని రాష్ట్రస్థాయి, యూనివర్సిటీ స్థాయిలో గుర్తింపు పొందడం కళాశాల తనకిచ్చిన అదృష్టమనీ, వారందించిన సహాయ సహకారాలు తనకెంతో సంతృప్తి నిచ్చాయని తెలియజేస్తూ నేటి తరం విద్యార్థులు విద్యా ప్రమాణాలతో పాటు క్రీడా రంగంలో కూడా పురోగతిని సాధించాలని, కళాశాల అందుకు అనుగుణంగా ఉందని కొనియాడింది. ఈ కార్యక్రమానికి బెస్ట్ ఔట్గోయింగ్ స్పోర్ట్స్ మన్ సయ్యద్ బాజీ మాట్లాడుతూ బాల్యం నుండి తనకు క్రీడలపై ఆసక్తి ఉందని, ఇంజనీరింగ్ కళాశాలలో ఆటలు ఆడే అవకాశం ఉండదేమోనని భావించానని, కానీ కళాశాలలో క్రీడలకు సంబంధించి అద్భుతమైన వసతులు కళాశాల యజమాన్యం ఏర్పాటు చేశారని, అన్ని రకాల క్రీడలపై చక్కటి శిక్షణను అందించి యూనివర్సిటీ, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి క్రీడకారులను తయారు చేసిన గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలకి నా కృతజ్ఞతలు తెలియజేశాడు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బుర్రా కరుణ కుమార్ మాట్లాడుతూ నేటితరం విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం కలగాలి అంటే విద్యతో పాటు మనోవికాసం, శారీరక ధృడత్వం అవసరమని మరియు విద్యార్థుల యొక్క జీవన నైపుణ్యములు, క్రీడల ద్వారా, సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అందుతాయని , ఇవి వారికి ఎంతో గుర్తింపును, వ్యక్తిత్వ వికాస నిర్మాణానికి దోహద పడతాయని తెలియజేశారు.

మిగతా కళాశాలలతో పోల్చుకుంటే మన కళాశాల విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుతున్నారని చెప్పటం అతిశయోక్తి కాదనీ ఎస్.ఆర్.జి.ఈ.సి. విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో నిలబడేలా అవసరమైన జీవన నైపుణ్యాలను యాజమాన్య సహకారంతో అందిస్తున్నామని రాబోయే నలభై సంవత్సరాల భవిష్యత్ కాలంలో విద్యార్థులు ధృడ చిత్తంతో ముందుకు సాగేలా కళాశాల ప్రమాణాలు, విధానాలు ఉన్నాయని తెలియజేశారు.

విద్యార్థుల ఆసక్తిని బట్టి వివిధ విభాగాలలో శిక్షణ ఇస్తున్నామని తెలిపి ఈ కార్యక్రమములో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు అందించారు.